# జల్స సాలానా యు.కె. సేవకులు, అతిథులకు విలువైన ఉపదేశములు

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 28.07.2023 తేదీన - హదీఖతుల్ మహ్దీ ఆల్టన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشْهَدُ أَنْ لَّآ إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ۔ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ○ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ○ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ○ إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ○ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ○ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ○

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి. నేడు అల్లాహ్ తఆలా కృపానుసారము అహ్మదియ్య జమాఅత్ యు.కె. జల్స సాలానా (వార్షిక సభ) ప్రారంభమగుతుంది. ఖిలాఫత్ ఆధ్వర్యములో ఇక్కడ జల్స సాలనా ప్రారంభమై సుమారు నాలుగు దశాబ్దాలు గడుస్తున్నవి. ఆరంభములో విశాల ఏర్పాట్ల వలన ఇక్కడి జమాఅత్‌కు చాలా శిక్షణ అవసరముండెను. ఇందుకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్రాబె రహిమహుల్లాహు తఆలా వ్యక్తిగత ఆసక్తితో మార్గదర్శనము చేశారు. రబ్వా నుండి సభ్యులను ఇక్కడికి పిలిపించి పని నేర్పించారు. వీరిలో గౌ॥ చౌధ్రీ హమీదుల్లాహ్ గారు అఫ్సర్ జల్స సాలానా కూడ పాల్గొనిరి. వారు చాలా సహకరించారు. 1985వ సం॥లో దాదాపు ఐదు వేల మంది అతిథులు పాల్గొన్నారు. ఇంత పెద్ద మొత్తంలో ఏర్పాట్లు ఎలా చేయగలమని, ఇందుకు కూడ అప్పుడు నిర్వహాకులు చింతిస్తుండిరి. ఇప్పుడైతే ఉపశాఖల ఇజ్తిమాలలో సైతం ఇంతకంటే చాలా ఎక్కువ సభ్యులు పాల్గొంటున్నారు. ఉపశాఖలు బాధ్యులు ఎంతో ఉత్తమ రీతిలో అన్ని ఏర్పాట్లు చేయగలుగుతున్నారు. ఈ విధంగా చూసినచో ఇప్పుడు యు.కె. జమాఅత్ గొప్ప అనుభవము పొందినది. అయినను ఇప్పుడు మూడు, నాలుగు సంవత్సరముల తర్వాత పెద్ద ఎత్తున జల్స మరల నిర్వహించబడుతుంది. అందుకే 40 వేల కంటే ఎక్కువ హాజరయ్యే అతిథులకు మనము ఏర్పాట్లు చేయగలమో లేదో అని నిర్వహాకులు కొంత మేరకు చింతిస్తున్నారు. అల్లాహ్ తఆలా కృపానుసారము ఇక్కడి నిర్వహాకులు ఎంతో అద్భుత రీతిలో ఏర్పాట్లు చేయగలరని నేను ఆశిస్తున్నాను.

గత ఆదివారము నేను కూడ అప్పటి వరకు జరిగిన ఏర్పాట్లను పరిశీలించాను. అల్లాహ్ తఆలా కృపానుసారము ప్రతి శాఖలోని సేవకులను నేను చాలా చురుకుగా వున్నట్లు, తమ పని పట్ల అవగాహన కలిగిన వారిగా పొందాను. అప్పటి వరకున్న ఇబ్బందులను అల్లాహ్ తఆలా దూరము కూడ చేశాడు. మనము అల్లాహ్ తఆలా శుభములను ఆకిర్షించువారిగా వున్నచో అతడు ఎల్లప్పుడు మన ఇబ్బందులను

తొలగించును. మన పనులు ఏదో మన తెలివితేటలు లేదా అనుభవముతో సఫలము కావు. కేవలం అల్లాహ్ తఆలా అనుగ్రహముతో సఫలమైతాయి.

ప్రతి సేవకుడు, పర్యవేక్షకుడు శ్రమ, ఉత్తమ ప్రవర్తనలు, దుఆలతో అల్లాహ్ తఆలా సహాయమును యాచిస్తు తమ పని చేయాలని గత ఖుత్బాలలో కూడ నేను సేవకులకు ఈ విషయమును సూచించాను. మీరందరు ఏ స్ఫూర్తితో డ్యూటీల కొరకు తమను తాము సమర్పించారో అదే స్ఫూర్తిని కొనసాగిస్తు ఎన్ని రోజులు డ్యూటీలు వున్నాయో ఈ సేవలందించండని నేను మరల ఆ సేవకులకు తెలుపుతున్నాను. డ్యూటీలతో పాటు మనము అల్లాహ్ తఆలా ప్రార్థనల హక్కును కూడ చెల్లించాలనే విషయమును గుర్తుంచుకోండి. తమ నమాజులను కూడ రక్షించుకోవలెను, తమ ఆత్మను పవిత్రము చేసుకొనుటకు కూడ ప్రయత్నించవలెను. ఇదే విధంగా జల్సకు వచ్చిన అతిథులకు సైతం నేను కొన్ని విషయములను నేడు చెప్పదలచితిని.

మొట్ట మొదటి మరియు అతి ముఖ్యమైన విషయమేమనగా సభలో పాల్గొంటున్న సభికులందరు ఈ సభ ఏదో ప్రాపంచిక జాతర కాదనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశమును ఎల్లప్పుడు గుర్తుంచుకోవలెను. మనము ఒకే ఉద్ధేశముతో ఈ సభలో పాల్గొంటున్నాము. ఆ ఉద్ధేశమేమనగా మనము మన విద్యా, ఆధ్యాత్మిక, ప్రవర్తనలను మెరుగు పరచుకోవలెను, అల్లాహ్, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో అభిమానమును పెంచుకోవలెను. ఈ విషయముల వైపు శ్రద్ధ కలిగివున్నప్పుడు సభ ఏర్పాట్లాలో కొన్ని చిన్న చిన్న అవాంతరాలను మనము పట్టించుకోకుండా వుండగలము.

సభలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరు సభ జరుగుతున్నప్పుడు అటు ఇటు తిరిగకుండా సభ కార్యక్రమాలలో పాల్గొంటూ, పూర్తి శ్రద్ధతో సభ కార్యక్రమాలను విధిగా వినవలెను. వీధులలో షాపింగ్ కొరకు తిరగకూడదు. పుస్తక శిబిరములను సందర్శించండి. కేంద్ర శాఖలు మొదలగు వారి ప్రదర్శనశాలల ను సందర్శించండి, తమ ధార్మిక, చరిత్ర పట్ల జ్ఞానమును పెంచుకోండి. ఇంతటి పెద్ద, తాత్కాలిక ఏర్పాట్లలో కొన్ని లోపాలు మిగులుతాయి. అందుకే వాటిని విస్మరించవలెను. ఉదా॥ ఆహార ఏర్పాట్లు వున్నాయి. నిర్ణీత సమయములో మీరు చేరుకోలేని యెడల ఏది అందుబాటులో వుంటే దానినే తినండి. రొట్టె మంచిగా చేయనిచో లేదా కాలినచో అనివార్య పరిస్థితిలో తప్ప దానిని తినవలెను. ట్రాఫిక్ ఏర్పాట్లలో కొన్ని ఫిర్యాదులు రావచ్చును. ఇందులో కూడ నిర్వహకులతో సహకరించవలెను. ఉత్తమ ప్రవర్తనలను ప్రదర్శించుట, మంచి గుణములను ప్రదర్శించుట, ఒకరు మరొకరితో చిరునవ్వుతో కలుస్తు, పరస్పరం త్యాగ స్ఫూర్తిని ప్రదర్శించుట కేవలం సేవకుల పని కాదు. అతిథులు కూడ ప్రత్యేకంగా ఇలాగే ప్రవర్తించవలెను.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. తన హృదయము మృదువుగా మారనంత వరకు, తనను తాను అందరి కంటే ఎక్కువ హీనంగా భావించనంత వరకు, గర్వములన్నియు దూరము

కానంత వరకు ఎవరు విశ్వాసి కాలేరు. జాతికి నాయకుడు కావాలంటే అతనిలో సేవా దృక్పథము పుష్కలంగా వుండవలెను. పేదలతో మృదువుగా, వినయముతో మట్లాడుట దైవామోదితుల సంకేతం. చెడుకు మంచితనముతో సమాధానమిచ్చుట సత్యమూర్తుల లక్షణం. కోపమును దిగమింగుట, కఠిన విషయమును తట్టుకొనుట ఎంతో గొప్ప వీరత్వం.

మనము ఈ మూడు రోజులలో ఈ విషయములను పాటించినచో ఎంతో కొంత మేరకు మనకు అలవాటు పడుతుంది. మిగతా రోజులలో కూడ మనము ఈ విషయములను ఆచరించగలము. తమపై తమ సోదరులకు ప్రాధాన్యతనిచ్చుట ఏదో సాధారణ విషయము కాదు. ఇదెంతో కష్టమైన పని. అందుకే ఇది విశ్వాసముతో కూడుకున్న విషయమని వారు (అ) సూచించారు. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఎవరైనా నాతో కఠినంగా మాట్లాడినప్పుడు నేను కూడ అతనికి కఠినంగా సమాధానమిచ్చినచో నా పరిస్థితి విచారకరం. వాస్తవానికి నేను అతని కొరకు దుఆ చేయవలెను. ఇటువంటి బోధనలను, పవిత్ర సమాజమును ఇస్లాం స్థాపించదలచెను.

తాను స్వయంగా వ్యాధులు లేకుండా వున్నప్పుడే ఇతరులకు చికిత్స చేయగలడు. అన్ని రకాల గర్వమును తీసిపారవేయవలెను. ఒకరు మరొకరి తప్పులను విస్మరించి, శాంతి, భద్రతల స్థితిని ఏర్పరచుటకు ప్రయత్నించినప్పుడే ఈ లక్ష్యమును పొందగలము. అందుకే ఇక్కడ గుమికూడినాము.

కొన్ని సార్లు కొట్టుకునే పరిస్థితి వస్తుంది. తమను తాము అదుపులో పెట్టుకోలేని వారు సభకు రాకూడదు. పార్కింగ్ విషయములో కూడ సహకరించవలెను. అల్లాహ్ తఆలా ప్రీతి కొరకు ఈ రోజులను గడిపినచో, ఆనందముతో భరించినచో అల్లాహ్ తఆలా మరో విధంగా కరుణించును.

సమాజములో శాంతి, భద్రతల వాతావరణమును ఏర్పాటు చేయుటకు, వ్యాపింపజేయుటకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. పేదలకు భోజనము పెట్టండి, పరిచయం వున్నా లేక పోయినా, తెలిసినా తెలియక పోయినా సలాం చెప్పండి. ఇప్పటికి తిండి దొరికినచో నీడ లేని వారు కోట్ల మంది వున్నారు. ఆకలితో వున్న వారికి అన్నం తినిపించండని ఇస్లాం ఆదేశిస్తుంది. ఈ వాస్తవమును ముస్లిం దేశములు అర్థము చేసుకొని, ఆందోళనను దూరము చేయుటకు ప్రయత్నించినచో బాగుండును.

సలాం చేయాలని వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించారు. కేవలం నోటితో సలాం చెప్పడం సరిపోదు. మనిషి హృదయపూర్వకంగా సలాం చెప్పినప్పుడు రక్షణ కల్పించుటకు కూడ ప్రయత్నిస్తాడు. అతని బాధలను కూడ దూరము చేయుటకు కృషి చేస్తాడు. ఈ రోజులలో రక్షణ సందేశము పంపించుటకు, సలాం ఆచారమును కొనసాగించుటకు ప్రతి అహ్మది ప్రయత్నించవలెను.

ఎవరితో ప్రయోజనము కలుగుతుందో వారిని లేదా అనుబంధము గల వారిని ప్రజలు మర్యాదగా కలుస్తారు. మనసులోని రాగద్వేషాలు దూరమైనప్పుడు, హృదయపూర్వకంగా ఒకరు మరొకరి కొరకు దుఆ చేసినప్పుడు, జల్సా వాతావరణము రక్షణాత్మకంగా మారినప్పుడు, ప్రజల హక్కులు చెల్లించుట

మన జీవిత కర్తవ్యమైనప్పుడు మాత్రమే నిజమైన శాంతి, భద్రతలు ఏర్పడతాయి.

హుజూరె అన్వర్ ఇట్లు ఉపదేశించిరి. జల్సా కార్యక్రమాలను మౌనంగా, శ్రద్ధతో వినండి, జల్సా ప్రాంగణంలో కూర్చోండి, కొందరి ఉపన్యాసములను ఉత్సాహభరితమైనందున వింటారు, మరి కొందరి ఉపన్యాసములను వినకపోవడంను హజ్రత్ మసీహ్ మౌఊద్ ఇష్ట పడలేదు.

జల్సా రోజులలో దైవ స్మరణ, దురూద్ షరీఫ్ చదవడం వైపు శ్రద్ధ చూపండి, ప్రస్తుతం ఎలాగూ ముహర్రమ్ రోజులే నడుస్తున్నాయి. అల్లాహ్ తఆలా పేరుననే వారి సల్లల్లాహు అలైహి వసల్లం ఆధ్యాత్మిక, కుటుంబ సభ్యులపై దౌర్జన్యము చేయబడెను. ఇప్పుడు ఇదే హింసను వారి సల్లల్లాహు అలైహి వసల్లం ఆధ్యాత్మిక కుటుంబము, మసీహ్ మౌఊద్ (అ), వారి (అ) జమాఅత్‌పై కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం పాకిస్తాన్‌లో చాలా కఠిన పరిస్థితులు నడుస్తున్నవి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అభిమానముతో చేస్తున్నామని అంటారు. వాస్తవానికి వారు స.అ.స. ఖాతమున్నబియ్యీన్, వారు స.అ.స. తెచ్చిన శాసనమే మా విశ్వాసానికి మూలము. వారి స.అ.స. ఆదేశముల మేరకే మేము మసీహ్ మౌఊద్‌ను నమ్మినాము. నేను పొందినదంతయు వారి సల్లల్లాహు అలైహి వసల్లంను అభిమానించినందుకే పొందానని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనేక చోట్ల ప్రస్తావించారు.

జల్సా గురించి ప్రస్తావిస్తు ఖుత్బా చివరలో హుజూరె అన్వర్ ఇట్లనిరి. అవగాహన కలిగిన స్త్రీలు జల్సా కార్యక్రమాలను వినాలని పిల్లలకు సూచించండి. జల్సా కార్యక్రమాల పత్రములో వ్రాసిన సూచనలను పాటించండి. అన్ని రకాల నష్టము నుండి అల్లాహ్ తఆలా రక్షించుగాక! తన అనుగ్రహము, కరుణను కురిపిస్తుండు గాక!

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ اَعْمَالِنَا۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Telugu Desk)*